# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | 08 డిసెంబరు 2023 | పేజీలు 10


### పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం
# సమిష్టిగా పని చేద్దాం
### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్**

జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో ఎస్పీ గురువారం పోలీసు అధికారులు మరియు పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో వెల్ఫేర్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష చేశారు. ఆరోగ్య, విద్య , విధులు, తదితర అంశాల పరంగా చేపట్టాల్సిన సంక్షేమ చర్యలను అందర్నీ సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈసమావేశంలో ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ ఐలు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ రమేష్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, రమణ, సరోజ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఐటి కోర్ టీం మంజు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ స్టేషన్‌ను
## ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి

**తలుపుల, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ను కదిరి డిఎస్పి శ్రీలత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని స్థానిక ఎస్సై మక్బూల్ బాషాను ఆదేశించారు. ప్రజార క్షణ ధ్యేయంగా పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయా లని సూచించారు. అలాగే స్థానిక కస్తూరి బా గురుకుల విద్యాలయం నందు కేజీబీవీ స్పెషలాఫీసర్ మోహా నమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమా వేశం ఏర్పాటు చేశారు. డిఎస్పి శ్రీలత హాజరై విద్యార్థులకు పలు సలహా సూచనలు ఇచ్చారు. బాలికలకు రక్షణ ఉన్న చట్టాల ను గురించి జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన బాల్య వివాహా లపై అవగా హన కల్పించారు. అలాగే రాత్రి పెద్దనా న్న పల్లి గ్రామంలో పల్లెనిద్ర ఏర్పాటు చేసి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కలుస్తా మని డిఎస్పి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్నికల నిబంధనల మేరకు
# విధులను నిర్వర్తించాలి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



ఎన్నికల నిర్వహణ సమయంలో సెక్టర్ ఆఫీసర్లు, పోలీసు సెక్టర్ ఆఫీసర్లు సమన్వయ సహకారాలతో భారత ఎన్నికల కమిషన్ నియమ నిబంధన మేరకు తమ విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. గురువారం పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లి ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో రాబోయే సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టర్ ఆఫీసర్లు మరియు పోలీసు సెక్టర్ ఆఫీసర్లకు శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఏఎస్పి విష్ణు, డిఆర్ఓ కొండయ్య, డీఎస్పీలు , ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు ,సిఐలు ఇతర పోలీస్ అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలు 2024న జరిగే నేపథ్యంలో ముందస్తుగా సెక్టార్ ఆఫీసర్లు మరియు సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల కు ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నేడు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో మొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని కోరారు. పోలీసు బందోబస్తు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేం దుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేవలం పోలీసు యంత్రాంగంతోనే ఎన్నికల నిర్వహణ పూర్తి కాదని, ముఖ్యంగా ఎన్నికల కమిషన్ ద్వారా నోటిఫికేషన్ జారీ అయినప్పటినుండి ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు సెక్టర్ ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని గుర్తుంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. సెక్టర్ ఆఫీసర్ల ప్రధాన భూమిక ద్వారానే ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ విధులు జరిగి సత్ఫలితాలు పొందుటకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో 6 నియోజకవర్గాల పరిధిలోని 32 మండలాల్లో 1516 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సెక్టార్ ఆఫీసర్ల విధివిధానాలను తెలుసుకొనే క్రమంలో భారత ఎన్నికల కమిషన్ ద్వారా రూపొందించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని బుక్ లెట్

మిగతా 02 ▸▸



### గ్రామ సచివాలయాలతో
# సువర్ణపాలన
### ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**

గ్రామ సచివాలయాలతో రాష్ట్రంలో సువర్ణపాలన జరుగుతోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ ప్రారంభించారు.గ్రామీణుల్లో కుల, మత, పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు పాలన అనేది ఆమడ దూరంలో ఉంటే నేడు నేరుగా ప్రజల ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయం ప్రజలు గ్రహించాలన్నారు. గత ప్రభుత్వంలో రైతులు సబ్సిడీలు పొందాలంటే కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేసేవారన్నారు. రైతుల కష్టాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించే పంట నుంచి పంట అమ్ముకునే వరకు రైతు భరోసా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో

మిగతా 3లో

### ప్రభుత్వ అధికారుల పై
## దాడి చేయడం
# హేయమైన చర్య
### నిరసన తెలిపిన రెవిన్యూ సిబ్బంది.

- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి.
- తహసీల్దార్ ఎస్. శహబుద్దిన్.

03



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పై దాడి చేయడం హేయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిని పోలీసులు చట్టపరిధిలో

### సంక్షేమ రథ సారథి జగన్మోహన్ రెడ్డిని
# మరోసారి ఆశీర్వదించండి
### - మంత్రి గుమ్మనూరు జయరాం

**మడకశిర మేజర్ న్యూస్ :**

సంక్షేమ రథసారథి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని కావున మరోసారి ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైన వుందని మంత్రి గుమ్మనూరు జయరాం కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గురువారం వైకాపా శ్రేణులలో సారథ్యంలో మడకశిరలో బీసీ సాధికార బస్సు యాత్ర నిర్వహించారు . తొలుత పట్టణం లోని సరస్వతీ విద్యా మందిరంలో మేధావుల సదస్సు నిర్వహించారు . అనంతరం అక్కడి నుంచి బస్సు యాత్ర ప్రధాన రోడ్డు గుండా రవాణా చేస్తూ వైయస్సార్



కూడలి చేరుకొంది . వైఎస్ఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ లో మంత్రి ప్రసంగిస్తూ సీఎం జగన్ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం

మిగతా 2లో

## యాడికిలో సంబరాలు... ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



**యాడికి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు యాడికి మండల కేంద్రానికి చెందిన బిల్డర్ అభిమాని కడ్డీలు నాగేంద్ర సంబరాలు నిర్వహించారు. తొలుత మెయిన్ బజార్లో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేశారు. నాగేంద్ర మాట్లాడుతూ గతంలో టిడిపి పార్టీకి చెందిన వాడిని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావడం మాకు ఎంతో ఆనందదాయకం అన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు ఆశయ సాధనలో నడుస్తున్నారని టిడిపి అభిమాని నాగేంద్ర తెలిపారు.

## నేడు రెండు గ్రామాల్లో అస్మిత్ రెడ్డి పర్యటన

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోనూ నిట్టూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి పాల్గొంటారని, ఇందుకు కార్యకర్తలంతా పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు మండల కన్వీనర్ రుద్రమ నాయుడు పిలుపునిచ్చారు.

## డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి..

### ప్రమాదాలు జరిగితే కేసులు తప్పవు



**యాడికి, మేజర్ న్యూస్ :** ఆటో ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని ప్రమాదాలు జరిగితే కేసులు తీవ్ర ఉంటా యని యాడికి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి డ్రైవర్లకు సూచిం చారు. గురువారం స్థానిక చెన్నకేశవ స్వామి టెంపుల్ వద్ద వివిధ ఆటో ట్రాక్టర్ డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ఆటోలో ఎక్కించరాదని ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లు స్పీకర్లు ఉంచుకొని అధిక సౌండు చేసుకుంటూ వెళ్తున్నారని వెనకవైపు వస్తున్న వారు సైరన్ మోగిస్తున్న వారికి దావ ఇవ్వకుండా పలు ప్రమాదాలకు కారణం అవుతున్నారని వారికి తీవ్రస్థాయిలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు కూడా పరిమితికి మించి ఎక్కించుకోరాదని అలా ఎక్కించిన ఎడల వారిపై కేసులు నమోదు అవుతాయని వీటిని గుర్తు పెట్టుకోవాలని కేసులు కట్టిన తర్వాత ఎటువంటి రికమండేషన్ చెల్లదని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## నేడు కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద పేట గ్రామంలో నూతనంగా కోదండ రామస్వామి లక్ష్మణ ఆంజనేయ నాగ విగ్రహ ప్రతిష్టలను ప్రతిష్టించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం రోజున ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రతిష్ట కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఇందుకు భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.



## రబీ సీజన్లో సాగు చేసిన పంటలను ఈ క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలి : వ్యవసాయాధికారి కే స్వాతి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలములో 2023 రబి సీజన్లో సాగు చేసిన పంటలను ఈ – క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి కే స్వాతి రైతులకు సూచించారు. పంట వేసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకము, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పత్రాలతో సంబంధిత స్థానిక రైతు భరోసా సిబ్బందిని సంప్రదించి సంబంధిత పొలంలో జీ.పి.యస్ కో ఆర్డినేట్స్ ద్వారా రైతులు పంట నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే 2023–24 రబీలో సాగుచేసిన ప్రతి ఎకరాలో ప్రతి పంట ఈ – క్రాప్ నమోదు చేయాలని మండలములోని రైతు భరోసా కేంద్ర సిబ్బందికి సూచించడము జరిగినది. ఇందులో భాగంగా ఈ రోజు అయ్యవ్వారిపల్లి లో ఈ పంట నమోదు ను పరిశీలించటం జరిగింది.



## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపాన జాతీయ రహదారిపై గురు వారం ద్విచక్ర వాహనం ఢీకొని రామమూర్తి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కల్లి పల్లి గ్రామానికి చెందిన రామమూర్తి నల్లచెరువు పోలీస్ స్టేషన్ సమీపాన రోడ్డు దాటుతుండగా కదిరి వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడం జరిగింద న్నారు. తీవ్రంగా గాయపడిన ఆయనను 108 లో కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై ఎస్సై లింగన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల పోరాటానికి సంఘీభావం

### తెలిపిన సిపిఎం(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గురువారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మున్సిపల్ కార్యాలయం దగ్గర సత్యాగ్రహ నిరాహార దీక్ష చేయుచున్న బాధితులు, ఏజెంట్లకు మద్దతుగా వారి శిబిరాన్ని సందర్శించి, వారితో మాట్లాడి వారి పోరాటానికి సిపిఎం ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సంఘీభావం తెలపడం జరిగినది. ఈ సందదర్భంగా నాయకులు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ యాజమాన్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్ణాటక, తమిళనాడు, చత్తీస్ గఢ్, పంజాబ్ రాష్ట్రాలలో పేద మద్దతు తరగతి ప్రజల నుండి అధిక వడ్డీలు ఇస్తామని ఆశ చూపి 7వేల కోట్ల రూపాయలు 32 లక్షల మంది ప్రజలతో అక్రమంగా వసూలు చేయడం జరిగినది. ఈ అక్రమ డిపాజిట్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ), సెమి పర్మిషన్ లేకుండానే అగ్రిగోల్డ్ సంస్థ అక్రమంగా ప్రజల నుండి వేల కోట్ల రూపాయలు వసూలు చేయడం జరిగినది. అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని చూసి చూడకుండా వదిలేయడంతో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీని ఫలితంగా అగ్రిగోల్డ్ బాధితులు 100మంది పైగా మరణించడం జరిగినది. అప్పటి ప్రతిపక్ష నాయకుడు పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే ప్రజలకు రావలసిన డిపాజిట్లు అన్నిటిని ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కానీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి డిపాజిట్ లను ఇప్పించడంలో వైపల్యం చెందినారు. అగ్రిగోల్డ్ ఆస్తులను సిఐడి శాఖ జప్తు చేయడం వరకే పరిమితమైనది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు వారి ఆస్తులను విక్రయించి డిపాజిట్లు ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. భవిష్యత్తులో వారు చేయబోవు పోరాటానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సంపూర్ణ మద్దతును ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, ఓపిడియర్ జిల్లా కమిటీ సభ్యులు రఘునాథ్ రెడ్డి, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు సత్తార్, కమిటీ సభ్యులు భాషా, జానయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిబంధనల మేరకు విధులను నిర్వర్తించాలి

మొదటి పేజీ తరువాయి

రూపంలో ఈ శిక్షణా తరగతులలో అందజేయడం జరిగిందని అన్నారు. ఇందులో ఉన్న ప్రతి అంశాన్ని అవగాహన చేసుకుని సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంతేగాక ఈ శిక్షణ కార్యక్రమంలో సెక్టర్ అధికారుల పనితీరుపై ప్రాజెక్టు ప్రజెంటేషన్ కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సెక్టర్ ఆఫీసర్లకు మెజిస్ట్రేట్ అధికారాలు ఉంటాయని ఎన్నికల నిర్వహణ సమయంలో ఏవైనా విఘాతం కలిగించే సమస్యలు వస్తే మెజిస్ట్రేట్ అధికారాలను ఉపయోగించాలని తెలిపారు. గ్రామాల్లోని ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా సెక్టర్ ఆఫీసర్లు, పోలీసు సెక్టర్ ఆఫీసర్లు సంయుక్తంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆయా పోలింగ్ కేంద్రాలపై గట్టిగా ఉండాలని, ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా గుర్తించాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్క సెక్టార్ పరిధిలో 10 నుంచి 12 పోలింగ్ స్టేషన్ లు ఉంటాయని అందువల్ల రేపటి నుండే 5 రోజులపాటు ముందస్తు చర్యలు చేపట్టే విధంగా ఆయా మండలాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే ఓటింగ్ సరళికి సంబంధించి పోలింగ్ కేంద్రంలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని, ముఖ్యంగా భవనాల ఎంపిక, నిరంతర విద్యుత్ సరఫరా, ఓటర్లకు మంచినీటి సౌకర్యము , తదితర మౌలిక వసతుల కల్పనలో ఇంకనూ ఏవైనా ఏర్పాటు చేయదల్చినట్లయితే వాటిని సంబంధిత ఆర్వోలు, ఏఆర్ఓలకు తెలియజేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను సందర్శించి ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకొని ఓటింగ్ లో పాల్గొనే ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్న విషయాలపై దృష్టిని సారించి నివేదికను సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల నిర్వహణ అధికారులు అయిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రి సైడింగ్ లకు సహకరించాలని మరి ముఖ్యంగా ఆయా పోలింగ్ కేంద్రాలలో గతం కంటే ఎక్కువగా ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులను నిర్వర్తించిన సీనియర్ అధికారులను సెక్టర్ అధికారులుగా నియమించడం జరిగిందని, వారందరూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నియమావళికి లోబడి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని పేర్కొన్నారు. సెక్టర్ ఆఫీసర్లు పోలీసు సెక్టర్ ఆఫీసర్లు తమ పరిధిలో ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకారాలు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ విష్ణు మాట్లాడుతూ సెక్టర్ ఆఫీసర్లు, పోలీసు సెక్టార్ ఆఫీసర్లు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఓటింగ్ రోజున ఆయా పోలింగ్ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ సెక్టర్ ఆఫీసర్లు, పోలీసు సెక్టార్ ఆఫీసర్లు కలిసి ఎన్నికల నిర్వహణ పనులను చేపట్టాలన్నారు. నిర్దేశించుకున్న తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఓటింగ్ కు ముందు ఆ తర్వాత కూడా ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం సెక్టార్ ఆఫీసర్లు పోలీసు సెక్టర్ ఆఫీసర్ల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కులాకుశంగా పలు అంశాలపై వివరించారు.

# సంక్షేమ రథ సారథి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో కులం మతం పార్టీ చూడని ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అలాంటి వ్యక్తిత్వం నేతకు ప్రజలు అండదండలు ఇవ్వాలన్నారు .ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి చేసిన సేవల్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లడం కోసం సాధికార బస్సుయాత్ర చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు అభివృద్ధి అంటే కేవలం రోడ్లు భవనాలు నిర్మించడం కాదని పేదల ఆకలి తీర్చగలిగినప్పుడే అభివృద్ధి అని పేర్కొన్నారు . చంద్రబాబు అమరావతిని రాష్ట్ర రాజధానిగా కాకుండా కుల రాజధానిగా మార్చాడని ఎద్దేవా చేశారు .దళితులకు ఐదు మంత్రి పదవులు ఇచ్చిన ఇక వ్యక్తి జగన్ అని కీర్తించారు.జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదరికం 12 శాతం నుంచి ఆరు శాతానికి తీసుకొచ్చిన ఘనత ఆయనదేనన్నారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంపై దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్ఆర్ ప్రత్యేకమైన అభిమానంతో సముద్రమట్టానికి ఎత్తులో ఉన్న మడకశిర ప్రాంతానికి నీరు ఇవ్వాలన్న సంకల్పంతో హంద్రీనీవా ద్వారా వీళ్లు ఇవ్వాలని ఆకాంక్షించారు .అనంతరం వచ్చిన చంద్రబాబు కానీ,కిరణ్ కుమార్ రెడ్డి కానీ ఈ ప్రాంతానికి నీరు ఇవ్వలేదన్నారు.ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అయిన తర్వాత ఈ ప్రాంతానికి నీరు తీసుకో రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు .వర్షాభావం వల్ల గుడిబండ అమరాపురం మండలాలకు ఆలస్యం అవుతుందన్నారు .ఆర్ అనంతపురం వద్ద నాలుగు పరిశ్రమలకు భూమి పూజ చేయడం కూడా జరిగిందని ఆయన పేర్కొన్నారు .214 కోట్లతో మడకశిర బైపాస్ కెనాల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారన్నారు .ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు పోకుల అశోక్ కుమార్ , జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ , హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ ,అసెంబ్లీ ఇంచార్జ్ దీపిక, తదితరులు ప్రసంగించారు. కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నలిని రంగే గౌడ్ , జడ్పిటిసి అనంతరాజు, ఎంపీపీ కవితా సత్యనారాయణ, కన్వీనర్ పుట్టకా మప్ప , కౌన్సిలర్లు, జడ్పిటిసి మరిది నరసింహమూర్తి వివిధ మండలాలకు చెందిన జడ్పిటిసిలు, ఎంపీపీలు, కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సతీమణి వై ఉమాదేవి ఆకస్మిక మృతి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి సతీమణి వై ఉమాదేవి ( 55 ) ఆకస్మికంగా మృతి చెందారు. అనారోగ్యంతో ఉన్న వై. ఉమాదేవి గురువారం ఉదయం హైదరాబాద్ ఆస్పత్రిలో మృతి చెందారు. దీంతో ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సైతం ఆమె మరణం నైరాస్యాన్ని నింపింది. ఎంతో ఆప్యాయతతో పలకరించి, తమ పట్ల ఉదారమైన స్వభావాన్ని వ్యక్తం చేసే తమ నేత వై శివరామిరెడ్డి సతీమణి వై ఉమాదేవి అమ్మవారు తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారని ఎల్లారెడ్డి కుటుంబం అభిమానులు ఎంతోమంది శోక సంద్రంలో మునిగిపోయారు. నేడు (శుక్రవారం) 12గంటల నుంచి స్వర్గీయ వై ఉమాదేవి అంత్యక్రియలకు ఏర్పాటు చేస్తున్నట్లు అభిమానులు ఒక ప్రకటనలో తెలిపారు. పలువురి సంతాపం: ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి సతీమణి వై. ఉమాదేవి మృతి పట్ల పలువురు తీవ్రమైన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ ఆమె మృతి తీవ్ర బాధాకరమని అన్నారు. శివరామిరెడ్డి కుటుంబానికి తమ వంతు సంతాపం ప్రకటించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల ఆంజనేయులు, సోనియా సీన, అబ్బాస్, ఇంద్రావతి ఓబులేసు, రేగటి చెన్నప్ప, సుధాకర్, శ్రీకాంత్ వర్మ, ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసారాము వై ఉమాదేవి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్సీ సతీమణి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన నేతలు

## రెండు నిముషాలు మౌనం పాటించిన నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సతీమణి ఉమాదేవమ్మ ఆత్మకు దేవుడు శాంతి చేకూర్చాలని వైస్సార్సీపీ నేతలు దేవుడిని ప్రార్థించారు. ఉరవకొండలో గురువారం జరిగిన మైనారిటీల కృతజ్ఞత సభలో పాల్గొన్న ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, అనంతపురం మేయర్ వసీం, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు రిజ్వాన్, జిల్లా సెక్రటరీ ఖాజా, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, ముస్లింలు తదితరులు ఉమాదేవమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కాంక్షిస్తూ రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన వహించారు. రవితేజ మండల సమాఖ్య అధ్యక్షులు ఉషారాణి, మరియు మండల కార్యదర్శి సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగినది. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ జెండర్ విభాగంలో ఆడ మగ తేడా లేకుండా ఇద్దరు సమానమే అని, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి గృహహింస, బాల్య వివాహాలు మొదలగు వాటి గురించి మరియు రక్తహీనత గురించి విద్యార్థినులకు కార్యక్రమంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, డిఆర్ డిఎ కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ రామప్రభ, నారాయణప్ప, పిడి రాజశేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్ ద్వారా పంట పొలాలకు ఎరువులు పిచికారి

**శింగనమల మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారిణి యు. ఉమామహేశ్వరమ్మ వికసిత భారత్ సంకల్ప యాత్ర సభకు శింగన మల కు విచ్చేసారు. టీ ఎం కె ఐ ఎస్ ఏ ఎన్, మట్టి నమూనా పరీక్ష ఫలితాల పత్రాలు, ఎరువుల రాయితీ ,నానో యూరియా, ప్రకృతి వ్యవసాయం, తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రైతులకు ఉపయోగపడే యంత్రం డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారీని డెమో ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏవో అన్వేష్ కుమార్ ఉమాదేవి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మట్కా బీటర్లు అరెస్ట్..

## రూ.48,200ల నగదు, 10సెల్ ఫోన్లు స్వాధీనం

### అరెస్టు వివరాలను వెల్లడించిన కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని పలు ప్రాంతాలలో మట్కా నిర్వహిస్తూ మట్కా ఆడుతున్న పదిమంది మట్కా బిటర్లను అరెస్టు చేసినట్లు కళ్యాణదుర్గం డిఎస్పి బి శ్రీనివాసులు తెలిపారు. గురువారం సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులు పలు వివరాలను వెల్లడించారు. అనంతపురం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు మట్కా నిర్వాహకులు పై నిగువేసిన పోలీసులు రాబడిన సమాచారం మేరకు కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్వి నాగరాజు, పట్టణ ఎస్సై యువరాజు, రూరల్ ఎస్సై సుధాకర్, స్పెషల్ పార్టీ ఎస్సై సుధాకర్ యాదవ్ కలిసి తమ పోలీస్ సిబ్బందితో నిగువేసి విశ్వాస నియా సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ముదిగల్లు బైపాస్ రోడ్డు నందు గల శ్రీనివాస కళ్యాణమండపం పరిసర ప్రాంతంలో ఉన్న పదిమంది మట్కా ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 48,200 రూపాయలు 15 సెల్ ఫోన్లు మట్కా చిట్టీలు సంబంధిత సామాగ్రి నీ స్వాధీనం చేసుకుని ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. ఈ మట్కా నిర్వహణకు ప్రధాన సూత్రధారి పట్టణానికి చెందిన గుంటికారి రవికుమార్ నేతృత్వం వహిస్తున్నట్లు తమకు సమాచారం పక్కాగా అందిందని ఈ రవికుమార్ బృందంలో వివిధ ప్రాంతాలకు చెందిన మట్కా బీటర్లు ఉన్నారని వారిలో ఓబులేసు, గాజుల మహేష్, పుట్టన్న, మసాలా రామాంజనేయులు, మురళి, నరసింహులు, బాపనపల్లి, నరసింహులు, మహేష్, తిప్పన్నలు ఉన్నట్లు డిఎస్పి శ్రీనివాసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులతోపాటు కళ్యాణదుర్గం పట్టణ ఎస్ఐ యువరాజ్, రూరల్ ఎస్సై సుధాకర్, స్పెషల్ పార్టీ ఎస్సై సుధాకర్, యాదవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఒక్క రోజు సత్యాగ్రహ దీక్ష ప్రారంభం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని ఒక్కరోజు సత్యాగ్రహ దీక్షలు మున్సిపల్ కార్యాలయం ముందు అగ్రిగోల్డ్ ఇంచార్జ్ ఎస్ఎండి గౌస్ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఈ దీక్షల్లో అగ్రిగోల్డ్ బాధితులు సి వెంకటేష్, హనుమంతయ్య, రామకృష్ణ, మహానంది, భాష, జానకమ్మ, రామలింగమ్మ, లక్ష్మీ, జయమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవింద్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ హాజరై మాట్లాడుత గత తొమ్మిది సంవత్సరాల క్రితం అగ్రిగోల్డ్ అనే ఒక సంస్థ నూతనంగా ఏర్పడి, 28 ప్రైవేట్ కంపెనీల కన్నా అత్యధికంగా వ్యాపారం చేసి అతి తక్కువ కాలంలోనే 2014 25 వేల కోట్లు ఆస్తిని సంపాదించి నేటికీ 30,000 వేల కోట్ల పైపడే నీటికి ఆస్తులు ఉన్నాయి. ఈ ఎదుగుదల చూసిన కొద్ది మంది రాజకీయ నాయకులు కన్ను పడింది వారి ఎదగడానికి అడ్డయింది. అగ్రిగోల్డ్ యాజమాన్యం ముందుకు సాగుకోకుండా బోర్డు తిప్పేసి కోట్లాను కోట్లు ఆస్తులు ఎనిమిది రాష్ట్రాల్లో సంపాదించింది దీనికి కొద్ది మంది రాజకీయ నాయకులు అండతో ఏజెంట్లను లబ్ధిదారులను రోడ్లు పాలు చేయడం జరిగింది అది గమనించిన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు గారు ఏకతాటిపై ఏజెంట్లను బాధితులను కలిపి పెద్ద ఎత్తున ఉద్యమ ఫలితంగా పది శాతం బకాయిలు చెల్లించింది అధికారంలోకి వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం మృతి చెందిన ప్రతి వ్యక్తికి ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి నేటి వరకు ఒకరి కూడా సహాయం చేయలేదు అందుకనే 90% మొత్తాన్ని వసూల్లో చేయాలని మరోసారి అగ్రిగోల్డ్ బాధ్యులు ఐక్యమై దశలవారీ ఉద్యమాలకు పిలుపునివ్వడం జరిగింది. అందుకోసమే మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని ఈ నెల 4 నుంచి 11 వ తేదీ వరకు సత్యాగ్రహ దీక్షలు ప్రారంభిస్తున్నారు. ఈ కార్యమాలో మద్దతు తెలిపినవారు. సీపీఐ రురార్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటిసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవేంద్ర ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు పుల్లయ్య సిపిఐ నాయకులు మల్లయ్య నూర్ రంగన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్ శ్యామ్ మరియు సిపిఎం డివిజనల్ నాయకులు భజన్-3శ్రీనివాసులు సిపియం మండల కార్యదర్శి దాసరి శీన సిఐటియు అధ్యక్షులు సాకే నాగరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుడు సురేష్ మండల నాయకులు రామాంజనేయులు షబ్బీర్ అలీ డి వైఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ అధికారుల పై దాడి చేయడం హేయమైన చర్య

మొదటి పేజీ తరువాయి

కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే ఈ సంఘ టనను ఖండిస్తూ తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బంది నిరసనను తెలియచేశారు. ఈ సందర్భంలో తహసీల్దార్ ఎస్ శహబుద్దిన్ పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం ఆ ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను రైతులకు, ప్రజలకు అందిస్తూ విధి నిర్వహణలో ఉన్న రెవిన్యూ అధికారుల పై దాడి చేసిన సంఘటన ను వ్యతిరేకిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనను తెలియ చేస్తున్నామని వారు పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి పొలానికి సంబంధించి న సర్వే నంబర్ 189 లో ఉన్న భూమికి ఎటువంటి సంబంధం లేని రియల్టర్ అయిన ఒక దళారి అయిన చిన్నపల్లి గ్రామానికి చెందిన సింగం కృష్ణారెడ్డి కుమారుడు సింగం సోమశేఖర్ రెడ్డి బుధువారం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న చెన్నేకొత్తపల్లి 2 వ విఆర్ఓ లోకేష్ పై దాడి చేసి కులం పేరుతొ దూషించిన నిందితుడిని భారతీయ చట్టాల ప్రకారం పోలీసులు కఠినంగా శిక్షించాలని, అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలని వారు అన్నారు.ఈ సంఘటన విషయమై జిల్లా కలెక్టర్ కు, ఆర్ డి ఓ కు సహితం నివేదికలను పంపించామని అన్నారు. నిందితుడి పై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు కూడా చేశామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ శహబుద్దిన్, శ్రీ సత్యసాయి జిల్లా గ్రామ రేవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు గంగన మహేశ్వర్ రెడ్డి, బాధితుడు వి ఆర్ ఓ లోకేష్ లతో పాటు ఇతర రేవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలతో

# సువర్ణపాలన

మొదటి పేజీ తరువాయి

ఎంపీపీ సునీత, జడ్పిటిసి భాస్కర్, మాజీ ఎంపీపీ గువ్వల రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గువ్వల పెద్ద వెంకటరెడ్డి, ఎంపీటీసీ నాగయ్య, ఏ ఓ శ్యాంసుందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**- - - బహిరంగ ప్రకటన - - -**

నా పేరు వలసయ్య ఆనంద్ భాస్కర్ మూర్తి, తండ్రి : వి. ప్రభుదాసు, వయస్సు : 56 సంవత్సరములు అయిన నాకు అనంతపురము జిల్లా, అనంతపురము డివిజన్కు చెందిన ఇటికెలపల్లి పంచాయితీ ఏరియాలోని సర్వే నెం: 203లో ఫ్లాట్ నెంబర్ 9 లో 0.06.25 సెంట్లు, ఫ్లాట్ నెంబర్ 10లో 0.07.14 సెంట్లు మొత్తం 0.13.39 సెంట్లు స్థలము కలదు. అనంతపురము యస్.ఆర్.ఓ. లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ : 9079 / 1989 తేది: 26-10-2023 తేదీన ఉ గం॥ 11-30 ని॥లకు సమయములో ఇటుకలపల్లి నుండి అనంతపురము యస్.కె.యు జిరాక్స్ సెంటర్ దగ్గర నా యొక్క స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినాయి. మా స్థలం యొక్క ఆస్తి వివరములు :-

| S.NO. | A.C | A.C | A.C | H.S |
|---|---|---|---|---|
| 203 | 40.25 పైకి | 20.12½ పైకి | 0.6.25 | 0.025 |
| 203 | 40.25 పైకి | 20.12½ పైకి | 0.7.14 | 0.029 |

ఫ్లాట్లు నెం: 9, 10 చెక్ బంది :
తూర్పు రోడ్డు, దక్షిణం : కదరి మెయిన్ రోడ్డు, ఉత్తరం : 16 వ నెంబర్ ఫ్లాటు, పడమర : 8 నెంబర్ ఫ్లాట్లు మొత్తం 0.13.39 సెంట్లు స్థలము కలదు. కావున నా యొక్క స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్ కు సంప్రదించగలరు.

**వలసయ్య ఆనంద్ భాస్కర్ మూర్తి, తండ్రి : వి. ప్రభుదాసు**
డి. 3-35-ఎ, శిబ్యాల విలేజ్, రాయచోటి మండలం,
అన్నమయ్య జిల్లా, పిన్ : 516269, సెల్ : 7095918803.

# ఘనంగా మహాలక్ష్మి 23వ జయంతి ఉత్సవాలు

## అంగరంగ వైభవంగా పాతఊరు కూరగాయల మార్కెట్లో నిర్వహణ



**అనంతపూర్ సిటీ మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు కూరగాయల మార్కెట్లో పెద్దమ్మ తల్లి జాతరను నిర్వాహకులు అత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. ఏళ్ల తరబడిగా కొనసాగుతున్న ఆచార వ్యవహారాల ప్రకారం పెద్దమ్మ తల్లి జాతరను అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని మార్కెట్ పరిసర ప్రాంతాలలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి జాతర కోసం ప్రత్యేకంగా కూరగాయల మార్కెట్ కు సెలవు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రెసిడెంట్ ఆనంద్ పసుపులేటి కృష్ణమూర్తి, పసుపులేటి రవికుమార్, పివీఎస్ ఉమేష్, మార్కెట్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్నదానం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో భోగేశ్వర స్వామి దేవాలయం నందు గురువారం అయ్యప్ప మాల ధరించిన స్వాములకు శివ స్వాములకు ఆంజనేయ స్వాములకు కాకతీయ హెూటల్ యజమాని గుణశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేశారు. గుణశేఖర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా ఏదో ఒక మంచి పని చేయాలని ఉద్దేశంతోనే మాల ధరించిన వారందరికీ అన్నదానం చేయించడం జరిగింది. ఈ మధ్యకాలంలో మనుషులకు ఎంత సేవ చేసినా ఏదో ఒక రోజు సహాయం చేసిన వారిని విమర్శిస్తూ ఉంటారు ఎందుకంటే భగవంతుని సేవ చేస్తే ఏదో ఒక రోజు పుణ్యం వస్తుందని ఉద్దేశంతోనే ప్రధాన కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుణశేఖర్ కుటుంబ సభ్యులు భక్తాదులు మాల ధరించిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

## ఆకట్టుకున్న సాంస్కృతి కార్యక్రమాలు కళాకృతుల ర్యాలీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో గురువారం నాడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని కుసుమగిరి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండుగ నిర్వహించారు. మండలంలోని నలుమూలల నుండి వందలాదిమంది వికలాంగులు తరలివచ్చి స్థానిక రామాలయం నుండి మార్కెట్, బ్యాంక్ సర్కిల్, మీదుగా వికలాంగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ దిక్కులు పేకటించేలా నినాదాలు చేస్తూ ర్యాలీగా స్థానిక తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వికలాంగుల సభావేదిక చేరుకున్నారు. ర్యాలీలో వికలాంగుల ప్రదర్శనలు చూపరులను బాగా ఆకట్టుకున్నాయి. కుసుమగిరి వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు సజ్జల వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఆర్డిటి కళ్యాణదుర్గం రీజియన్ ఎస్టిఎల్ కిష్టయ్య, కుందుర్పి, కంబదూరు మండలాల ఏరియా టీంలీడర్ నారాయణస్వామి, ఎస్కె చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రకృతి ప్రేమికుడు, ప్రముఖ గాయకుడు లెనిన్ బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డీ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ బిజెపి కన్వీనర్ చిరంజీవిరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో వికలాంగులు అన్ని రంగాలలో ముందు ఉం డాలన్నారు. అన్ని దిగజాలుగా విజయం సాధించాలంటే అందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించు కోవాలన్నారు. రాబోయే కాలంలో మానవ మనుగడకు ఇబ్బంది కలగకుండా ప్రతిఒక్కరూ చెట్లను పెంచుకోవాలన్నారు. మండలంలోని వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం వికలాంగుల అందరూ కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నారు. అనేక మంది వికలాంగులు వేదికపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల కుసుమగిరి వికలాంగుల సంఘం నాయకులు మరిస్వామి, శ్రీనివాసులు, ఈరన్న, భాగ్యమ్మ, గోవిందు, దేవరాజు, లక్ష్మీ వెంకటరమణ, భీమరావు మండలంలోని నలమూల నుండి వందలాది మంది వికలాంగులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా వైఎస్ జగన్

## మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముస్లింలకు అండగా ఉండేది, వారి అభివృద్ధికి కృషి చేసేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, మైనారిటీ నేతలు అన్నారు. మదర్సా పిల్లలకు తాగునీటి సమస్యను పరిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కి గురువారం పార్టీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఆల్ జామత్తుల్ ఇస్లామియా నూరు హుదా, దారుల్ ఉలూమ్ రజయే గౌసే ఆజం మదర్సాలకు గత 20ఏళ్లుగా త్రాగునీటి వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యను గుర్తించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి వెంటనే పైపులైన్లు వేయాలని స్థానిక ప్రజాప్రతినిధులను ఆదేశించారు. దింతో మండల నిధులు రూ. 1.5లక్షలు, రూ. 2.5 లక్షలు జలజీవన్ మిషన్ నిధులతో ప్రత్యేక పైపులైన్లు వేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. దింతో ముస్లిం మదర్సాల త్రాగునీటి సమస్యను తీర్చినందుకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయా మదర్సాల ప్రతినిధులు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. స్థానిక చెక్పోస్టు సమీపంలోని కబరస్థాన్ ఎదురుగా ఉన్న మదర్సాలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహమ్మద్, అనంతపురం మేయర్ వసీం సలీమ్, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు రిజ్వాన్, జిల్లా సెక్రటరీ ఖాజా, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, పిఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా, కో అప్షన్ పామిడి సలీమ్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, సర్పంచ్ లలిత, ఎంపీపీ నరసింహులు, జడ్పిటీసీ పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, మాదర్సా ప్రతినిధులు మౌలానా, ఖాదర్, అబూ సాలెహ, బేల్దార్ జీలాన్, బాబా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన్న సీఎం అయ్యాక ముస్లింలకు అన్నివిధాలుగా అండగా వుంటున్నారన్నారు. ఓట్ల కోసం ముస్లింలపై కపట ప్రేమ నటించే తెలుగుదేశం పార్టీలా కాకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పదవితో ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల పదవులు ఇచ్చి మాట నిలుపుకున్నాడన్నారు. నేడు దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ముస్లిం సోదరులు అభద్రతా భావంతో ఉంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రం గుండె మీద చేయి వేసుకుని దైర్యంగా వుంటున్నారన్నారు. అంతటి ధైర్యాన్ని జగన్ కల్పించారని తెలిపారు. ఇక ఉరవకొండ నియోజకవర్గంలో ముస్లిం కుటుంబాల అభివృద్ధికి తాము అన్ని రకాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే అనేక పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవలే షాదీఖాన నిర్మాణానికి రూ. 50 లక్షలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామని త్వరలో నిధులు విడుదల అవుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఖాజీలు అబ్దుల్ హై, పామిడి అజీమ్, వజ్రకరూరు ఖాజీ చాంద్ బాషా, జేసిఎస్ కన్వీనర్ అసిఫ్, యువజన నాయకుడు వడ్ల సలీమ్, ఎం ఏ జీలాన్, ఉస్మాన్, హెూన్నూరు సాబ్, ఆర్ఎంఎం రహంతుల్లా, మద్దికెర అన్వర్, అయ్యర్ దాదు, అయ్యర్ సాదిక్, పామిడి నూర్, బెలగల్ షమ్ము, గోల్డ్ జాఫర్, కనేకల్ రఫీక్, తాజు, తన్వీర్, తాషా ఖాదర్, ముల్లా జీలాన్, రఫిక్, షేక్షా, ఇర్ఫాన్, శంశుద్దిన్, మమ్మీ, శర్మస్, వైస్సార్సీపీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, సమన్వయకర్త ఓబన్న, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు బసవరాజు, నిర్మలా నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కదిరి రైల్వే గేట్ ఫ్లై ఓవర్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

## బాధిత కుటుంబాలతో పరిటాల శ్రీరామ్

- అరకొర నష్టపరిహారం చెల్లించి ఇల్లు కూలుస్తామంటే ఒప్పుకోం
- హైకోర్టులో స్టే ఉన్న ఇల్లు కూల్చడం దుర్మార్గమైన చర్య
- అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తాం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గల కదిరి రైల్వే గేట్ ఓవర్ బ్రిడ్జి బాధిత కుటుంబాలకు హైకోర్టులో స్టే ఉన్న వారీ గృహాలు కూల్చడం దుర్మార్గమైన చర్యగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఆర్ అండ్ బి అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలో గల కదిరి గేటు వద్ద ఫ్లై ఓవర్ నిర్మిస్తున్న సంగతి మన అందరికీ తెలిసింది, అందులో భాగంగా ఫ్లైఓవర్ బాధిత కుటుంబాలకు అరకొర నష్టపరిహారం చెల్లించి బాధిత కుటుంబాలకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బాధిత కుటుంబాల ఇళ్లను కూల్చడానికి ఆర్ అండ్ బి అధికారులు చేరుకోగా విషయాన్ని తెలుసుకున్న ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు పరిటాల శ్రీరామ్ గురువారం హుటాహుటిన అక్కడికి వెళ్లి అధికారులతో మాట్లాడి కోర్టు స్టే ఉన్నా కూడా కూల్చడం సరైన పద్ధతి కాదని,అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం మంచిది కాదని అధికారులను హెచ్చరించారు. వెంటనే సంబంధిత ఆర్.అండ్.బి ఈ ఈ. తో పరిటాల శ్రీరామ్ మాట్లాడి తక్షణమే ఇల్లు కూల్చడం నిలుపుదల చేయాలని కోరగా అందుకు స్పందించిన అధికారులు ఇళ్లను కూల్చకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈసందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఒక్క ధర్మవరం నియోజకవర్గం లోనే ఇల్లు కూల్చడం, చెట్లు నరకడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదని వెంటనే ఈ పద్ధతులు ప్రతి ఒక్కరు మార్చుకోవాలని ముఖ్యంగా అధికారులు అధికార పార్టీ నాయకుల ఆదేశాలను పాటిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్టం ముందు దోషులుగా నిలబడాల్సి వస్తుందని పరిటాల శ్రీరామ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో కదిరి రైల్వే గేట్ ఫ్లై ఓవర్ బాధిత కుటుంబాలకు తగిన రీతిలో నష్టపరిహారం చెల్లించేంతవరకు బాధితుల ఇండ్లు తొలగించడం జరగదని, బాధిత కుటుంబాలకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, విజయ్ కుమార్, రవూఫ్ రాళ్లపల్లి షరీఫ్, కొత్తపేట ఆది, నాగూరు హుస్సేన్, కత్తుల బాబ్జి, భీమనేని ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## - 9వ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వము యొక్క లక్ష్యమని 9వ వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా గురువారం గాంధీనగర్ సచివా లయం వద్ద "పల్లెకు పోదాం" అనే కార్యక్ర ˇమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం డిపిటి/ నాన్ డిప్యూటీ ద్వారా సంక్షేమ పథకాలకు అందజేసిన డిస్ప్లే బోర్డును (రూ .20.63 కోట్లు) వారు ఆవిష్కరించారు. అనంతరం మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధి పనులను నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి, అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు ప్రభుత్వం ద్వారా పలుసార్లు నిధులను తెచ్చి, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందువల్ల గుడ్ మార్నింగ్ లో అనేక సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కాలంగి శ్రీనివాసులు, వార్డు ఇన్చార్జులు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లతో పోలీసుల సమావేశం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పోలీసులు ఈరోజు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. పీసులు చేసిన సూచనలు ఇలా.. ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి, డ్రైవింగ్ సమయంలో యూనిఫామ్ తప్పకుండ ధరించాలి, ఆటోలకు సంబంధించిన అన్ని రికార్డ్స్ తప్పకుండ జిరాక్స్ కాపీ లను ఉంచుకోవాలి, పరిమితికి మించి ప్రయాణికులను తీసికెళ్లరాదు... డ్రైవర్ సీట్ ప్రక్కన ప్రయాణికులను ఎక్కించుకోరాదు, మద్యం సేవించి ఆటో లను నడుపరాదు, ఆటోలకు నెంబర్లను తప్పని సరిగా తీసుకోవాలి, రోడ్డు భద్రత నియమాలు పాటించాలి... అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.



## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులు సాగులో సమయాన్ని. అనవసర ఖర్చులు. తగ్గించుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు చేపట్టాలన్నారు ఈ సందర్భంగా అర్హులైన వారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఈశ్వరమ్మ. ఎంఈఓ2 శివప్రసాద్. కెనరా బ్యాంక్ మేనేజర్ రమేష్, శంకర్ నాయక్. ఏవో అన్వేష్ కుమార్. సూపర్డెంట్ సత్యనారాయణ ఏపిఎం నారాయణస్వామి. గ్రామ సర్పంచ్ నాగ మునెమ్మ. సూపర్వైజర్ ధనలక్ష్మి. పంచాయతీ కార్యదర్శులు రామాంజనేయులు .ఓబిరెడ్డి. వీఆర్వో తాతయ్య. మహిళా పోలీస్ హరిత. ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయశ్రీ. సోషల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర. సచివాలయ ఎంపీ ఈ ఓ ఉమా. డిపార్ట్మెంట్ సుధాకర్ . కేజీబీవీ సిబ్బంది. విద్యార్థినిలు. సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## ఏఆర్ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాలకు చెక్కులు అందజేత

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇటీవల మృతి చెందిన ఏఆర్ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాలకు అడిషనల్ కార్పస్ ఫండ్ ల కింద మొత్తం రూ. 3 లక్షల విలువ చేసే చెక్కులను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ గురువారం అందజేశారు. ఏఆర్ఎస్సై షంషీర్ వలీ, సివిల్ కానిస్టేబుల్ ఉమేష్, ఏ.ఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లు రోడ్డు ప్రమాదం, అనారోగ్య కారణాలతో వేర్వేరుగా మృతి చెందారు. ఈ మూడు కుటుంబాలకు అడిషనల్ కార్పస్ ఫండ్ కింద చెరో రూ. 1 లక్ష ప్రకారం మొత్తం రూ. 3 లక్షల విలువ చేసే రెండు చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. షంషీర్ వలీ భార్య మస్తాన్ భీ... ఉమేష్ భార్య వనిత...కిరణ్ కుమార్ భార్య అనితలు చెక్కులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనా ధికారి శంకర్ , తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నిధుల విడుదలతో పనులు మొదలు



శింగనమల మేజర్ న్యూస్ : 10 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం గత నెల 26వ తేదీన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి శింగనమల మండలం ఆనందరావు పేట గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ , తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. దాదాపు 23 లక్షల రూపాయల వ్యయంతో ఈ రెండు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరువెందల గంగన్న, నరసింహుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## త్రివిధ దళాల కుటుంబాల సంక్షేమానికి సహకరించాలి : కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** మన దేశ రక్షణలో భాగంగా త్రి సాయుధ దళాలు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమైనవని, వారి కుటుంబాల సంక్షేమానికి తగినంతగా సహకరించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు కోరారు. ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో గురువారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన త్రిసాయుధ దళాల (ఆర్మీ ఫ్లాగ్ డే) పతాక దినోత్సవము పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి శ్రీనివాసులు కలెక్టర్ షర్ట్ కు సాయుధ పతాక నమూనా స్టిక్కర్ ను అతికించారు. అనంతరం సైనిక సంక్షేమ నిధికి తమ వంతుగా హుండీ లో విరాళం అందించి విరాళాలు సేకరించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రజలకు త్రి సాయుధ దళాల పతాక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సేవలో వీర జవానుల సేవలు మరువలేనివని,మాజీ సైనికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మన దేశ సేవలో భాగంగా ఎముకల కొరికే తీవ్ర చలిలో,కుండపోత వర్షాలైనా, భగ్గుమనే ఎండలతో పాటు ప్రకృతి వైపరీత్యాల్లో ఇతర దేశాల శత్రువుల కుట్రలు, దాడులను సైతం ఎదుర్కొంటూ తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశ రక్షణ కోసం శ్రమిస్తున్న సైనికుల ఆత్మ స్థైర్యానికి జిల్లాలోని ప్రతి ఒక్కరూ కృతజ్ఞతులై ఉండాలన్నారు. సైనికుల సంక్షేమం పట్ల కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు నిబద్ధతతో తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు.



1949 లో ఆనాటి దేశ రక్షణ కమిటీ త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని డిసెంబర్ 7న జరుపుకోవాలని నిర్ణయించిందని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజల ధన, మాన ప్రాణాలను రక్షించడంలో సాయుధ దళాలు ముందు వరుసలో ఉంటాయని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం శ్రమిస్తున్న వీరి త్యాగాలను, సేవలను గుర్తించి సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి పౌరుడు నైతిక బాధ్యతగా స్పందించి సైనిక సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగ సంఘాల అధ్యక్షులు అన్వర్ బాషా కలెక్టర్ చేతుల మీదుగా సైనికుల సంక్షేమ నిధికి రూ. 25,380 లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ సంఘం ధర్మవరం అధ్యక్షులు రామిరెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఉద్యోగులు గిరీష్ , బాబా ఫకృద్దిన్ లు పాల్గొన్నారు.

## కల్తీ ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**
కల్తీ ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర సివిల్ సప్లై కన్జ్యూమర్ అఫైర్స్ కమిషనర్ ఆదేశాల మేరకు పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర తో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యతతో కూడిన ఆహారం తీసుకోవాలని, ప్యాకింగ్ ఆహారం నాణ్యత తేదీని చూసి కొనుగోలు చేయాలని తెలియజేశారు. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర మాట్లాడుతూ వఆహారంలో కల్తీలను ఏ విధంగా కనుగొనాలి, కల్తీల వల్ల కలిగే ప్రమాదాలు నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కల్పించారు. కల్తీల వల్ల ఆరోగ్యానికి ఏ విధంగా హాని జరుగుతుంది, వాటిని రూపుమాపడానికి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఫుడ్ ఇన్స్పెక్టర్ల ద్వారా జిల్లాలో కల్తీ లేకుండా ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతినిత్యం కల్తీల పట్ల అప్రమత్తంగా ఉండి వినియోగదారుల చట్టాలను తెలుసుకొని ఏదైనా మోసం జరిగినట్టయితే వినియోగ దారుల సంఘాలకు లేదా వినియోగదారుల కోర్టు ఆశ్రయించి తగు న్యాయం జరిగేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కాలేజ్ అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అయ్యో పాపం.. మూగజీవాలు.!

- బొబ్బల వ్యాధి బారిన పశువులు..
- నరసప్పగారిపల్లిలో ఆవు మృతి..
- అనారోగ్యంతో ఆవులు..
- దిక్కుతోచని స్థితిలో పశువుల కాపరులు..
- పట్టించుకోని పశువైద్యాధికారులు, సిబ్బంది..

**కదిరి, మేజర్‌న్యూస్ :**
ఆరుగాలం పండించిన పంట చేతికి రాక, పెరిగిన అప్పులు తీర్చలేక పీకల్లోతు కష్టాల్లో ఉన్న రైతన్నలు జీవనాధారం కోసం వేలకు వేలు అప్పులు చేసి ఆవులను కొనుగోలు చేశారు. అంతా బాగుందనుకొనే లోపే ఆవులు అనారోగ్యం పాలై మృతి చెందుతున్నాయి. ఏం చేయాలో దిక్కుతోచక హుటి హుటిన పశు వైద్యాధికారులు సంప్రదిస్తే అలుకు పలుకు లేకపోవడంతో పశు కాపరులు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతం. ఒక వైపు నమ్ముకొన్న పంటలు చేతికి రాకపోవడంతో వ్యవసాయ పనులను వదిలివేసి గ్రామీణులు కొందరుపశు పోషణపైనే ఆధారపడి జీవనం సాగిస్తుండగా ఉన్న ఫలంగా పశువులు మృత్యు వాత పడుతుండడంతో పాడి రైతులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గాండ్లపెంటమండలంలోని గొడ్డువెలగల పంచాయతీ పరిధిలో నరప్పగారిపల్లి గ్రామస్తులు ఎక్కువగా పశు పోషణ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన వేమయ్య కుమారుడు గణేష్‌కు దాదాపు 15 పశువులు దాకా ఉన్నాయి. నెల రోజుల నుంచి పశువులకు బొబ్బల వ్యాధి సోకింది. వ్యాధి సోకడంతో ఓ ఆవు మృతి చెందగా, మరో ఆవు నడవ లేని స్థితికి చేరుకొందని రైతు గణేష్ వాపోయాడు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఆవులను పోషించుకొంటున్నామని, ప్రస్తుతం బొబ్బలు (అంత్రాక్స్) వ్యాధికారణంగా పశువులు మృత్యు వాడపడుతున్నాయని వాపోయాడు. బొబ్బలు వ్యాధి సోకడాన్ని గురించి పశువైద్య సిబ్బందికి తెలియజేసినా వారు పట్టించుకోలేదని, గోపాల మిత్రలు తమ గ్రామానికి వచ్చినా దాఖలాలు లేవని, వారికి అంత్రాక్స్ వ్యాధి సోకినట్లు ఫోన్ చేసినా పట్టించుకోలేదని వాపోయారు. పెంచుకొంటున్న పశువులు పడుతున్న బాధను చూసి, కదిరి పట్టణంలోని పశువైద్యానికి సంబందించిన మెడికల్ వేలకు వేలు పెట్టి మందులు కొనుగోలు చేయాల్సి వస్తోందని అయినా కూడా వ్యాధి ముదురుతోందన్నారు. దానితో మిగిలిన పశువులకు కూడా బొబ్బల వ్యాధి సోకుతుందేమోనని భయంగా ఉందని రైతు వాపోయాడు. అలాగే గేదెర్ల గ్రామానికి చెందిన మహిళా రైతు పార్వతి కి రెండు పశువులకు బొబ్బల వ్యాధి సోకిందని, ఆ పశువులు కూడా నడవలేని స్థితికి చేరుకొన్నట్లు తెలిపారు. గ్రామాలలోని పశువులకు రోజు రోజుకు బొబ్బల వ్యాధి వ్యాపిస్తున్న పశువైద్య సిబ్బంది పట్టించుకోలేదని రైతులు తమ ఆవేదనన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. పశు వైద్యాధికారులు తమ నిర్లక్ష్యం వీడి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పర్యటించి తమ పశువులకు కాపాడాలని రైతులు కోరుతున్నారు.



బొబ్బల వ్యాధి సోకిన పశువులు

# పార్టీ ద్రోహుల పేర్లు రాసుకుంటున్నా

**-ధర్మవరంలో తిరుగులేని మెజార్టీ చూస్తారు**
**-ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు**
**-టీడీపీలోకి మాజీ ఎంపీపీ మద్దిలేటితో పాటు మరో 500 మంది చేరిక**



**ధర్మవరం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వైసీపీ నాయకులతో పాటు.. పార్టీలో ఉంటూ ద్రోహం చేస్తున్న నాయకుల పేర్లు కూడా రాసుకుంటున్నానని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో కీలకంగా ఉన్న మాజీ ఎంపీపీ, వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ బోయ మద్దిలేటితో పాటు పలువురు కీలక నాయకులు ఇవాళ వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఓబుళనాయునిపల్లి మాజీ సర్పంచి నరసింహులు, గంటాపురం మాజీ సర్పంచ్ అప్పస్వామి, శ్రీనివాసులతో పాటు మొత్తం 175 కుటుంబాల వారు గురువారం శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీరామ్ అందరికీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలోకి చేరిన మద్దిలేటితో పాటు ఇతర నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో తాము ఎప్పుడో చేరాల్సి ఉందని.. కానీ కొందరు నేతల దుష్ప్రచారం వలన ఇన్ని రోజుల సమయం పట్టిందన్నారు. కానీ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలోనే తెలుగుదేశం పార్టీ ఇక్కడ గెలుస్తుందని నమ్మామని.. అంతే కాకుండా వైసీపీని ఎదుర్కొని నిలబడే శక్తి శ్రీరామ్ కు మాత్రమే ఉందని నమ్మి పార్టీలోకి వచ్చామన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి రావాలని నియోజకవర్గ వ్యాప్తంగా చాలా మంది అనుకుంటున్నారని కానీ.. కొందరు నాయకులు దుష్ప్రచారం, పక్కదారి పట్టించే మాటల వలన ఆలస్యం అవుతోందన్నారు. ధర్మవరంలో టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీ నాయకుల్ని ఏ విధంగా చూస్తున్నామో పార్టీలో ఉంటూ ద్రోహం చేస్తున్న వారిని కూడా అదే విధంగా చూడాల్సి వస్తోందన్నారు. లోకేష్ రెడ్ డైరీ లో పార్టీకి ఇబ్బంది పెట్టే వారి పేర్లు ఏ విధంగా రాస్తున్నారో..అలాగే నేను ధర్మవరంలో ఒక డైరీ రాస్తున్నానని ఆ డైరీలో అందరి పేర్లు ఉన్నాయన్నారు. పార్టీలోకి వచ్చిన మద్దిలేటి లాంటి నాయకులతో కలసి వైసీపీని ఓడించడమే లక్ష్యంగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్ కుమార్, గొర్తి మహేష్ చౌదరి, పోతుకుంట లక్ష్మన్న, గొట్లూర్ శ్రీనివాసులు, రావూఫ్, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, చిగిచెర్ల రాఘవరెడ్డి, కొత్తపేట ఆది, భీమనేని ప్రసాద్ నాయుడు, కత్తుల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# సంగీత విభావరిని విజయవంతం చేయండి

**- ఘంటసాల కళారాదనా సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కళాజ్యోతి ప్రాంగణమునందు ఈ నెల 10వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడే సంగీత విభావరి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంటసాల కళారాదనా సమితి బాలం శ్రీనివాసులు, సోలిగాళ్ల చిన్న వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్, కే తా గోపాల్, పూజారి రామాంజనేయులు, పూజారి లక్ష్మీనారాయణ, పులిచెర్ల శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు సాంస్కృతిక మండలిలో సంగీత విభావరి యొక్క కరపత్రాలను విడుదల చేశారు. తదుపరి వారు మాట్లాడుతూ కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు, కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం వారి జ్ఞాపకార్థం సంగీత విభావరి పాటల కచేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యఅతిథిగా ఆర్డీవో రమేష్ రెడ్డి, సభాధ్యక్షులుగా కళాజ్యోతి సంస్థ అధ్యక్షులు కుంటిమల నారాయణ హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయని గాయకులుగా బాలం శ్రీనివాసులు, కేతా గోపాల్, పూజారి రామాంజనేయులు, జ్యోతి- అనంతపురం, పులిచెర్ల శ్రీహరి, ప్రేమ్ నాథ్- కీబోర్డ్ ప్లేయర్,- కళ్యాణదుర్గం, రాజు- రిథమ్ ప్యాడ్ ప్లేయర్- ఎమ్మిగనూరు, పూజారి లక్ష్మీనారాయణ ,పులిచెర్ల శ్రీనివాసులు, జల్లి శ్రీరాములు, బి. సుమలత- అనంతపురం, బి. రమణ- తబలా ప్లేయర్- కదిరిలచే ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఆర్.లోచర్లలో

# 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆర్ లోచర్ల గ్రామ సచివాలయంలో గురువారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ కార్యక్రమాలలో లబ్ధిదారులకు అందించిన నగదు డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ ఎంపీపీ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. అనంతరం వైయస్సార్సీపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగ జిల్లా అధ్యక్షుడు జెట్టి మారుతీ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ రవి శేఖర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచులు సోమిరెడ్డి, గంగాధర్, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆశాజ్యోతి జగనన్నే : జడ్పీటీసి నీలం




**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** పేదల ఆశాజ్యోతి జగనన్నే అని జడ్పీటీసీ నీలం భాస్కర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రేకలగుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగ నే ఎందుకు కావాలని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి నీలం భాస్కర్ ఎంపీపీ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ పేదల పట్ల ఏపీ ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన పథకాలే పేదల సంక్షేమ సారధిగా చెప్పుకోవడానికి ముఖ్య కారణాలు అన్నాడు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగిస్తున్నారని, రైతు ముంగిటకే ఆర్బీకె లు నిర్మిస్తూ గ్రామాల్లోని నిరుపేద రైతులకు అందరికీ అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ ఆలూరు రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ నరసమ్మ,నారాయణస్వామి,చేదళ్ల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జేసి ఎస్ కన్వీనర్ బైపు రెడ్డి,అమ్మవారిపేట రంగా, లక్ష్మీనారాయణ, నాగోజీ రామాంజి,నాగరాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళ శక్తి సొసైటీ

# ఆధ్వర్యంలో లీగల్ క్యాంప్ నిర్వహణ

**- సీఈఓ రమీజా**



**రామగిరి మేజర్ న్యూస్:** స్థానిక టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రామగిరి మండలంలో కానుగులుకుంట గ్రామం నందు గురువారం మహిళా శక్తి సొసైటీ అధ్యక్షురాలు ఎస్ వహీదా ఆధ్వర్యంలో లీగల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా శక్తి సొసైటీ సీఈవో మాట్లాడుతూ గురించి ఒక నాటికను ప్రదర్శించడం జరిగింది. ఇందులో భాగంగా సొసైటీ లీగల్ ఎయిడ్ కమిటీ గురించి మహాశక్తి పాలకవర్గం తెలపడం విశేషం .ఈ కార్యక్రమంలో టిబక్టివ్ కలెక్టివ్ ప్రధాన కార్య నిర్వహణ అధికారి కవిత ,ప్రోగ్రాం అసోసియేట్ గౌరీ, కలెక్టివ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

**- ఎస్సై జనార్ధన్ నాయుడు**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పేరూరులోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో గురువారం రామగిరి ఎస్సై జనార్దన్ నాయుడు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం దానివల్ల కలిగే దుష్పరిమాణాలు ,, యాంటీ ర్యాగింగ్ మరియు రోడ్డు ప్రమాదాలు పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జనార్దన్ నాయుడు మాట్లాడుతూ మాదక దవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు .మాదకద్రవ్యాల వైపు మొగ్గుచూపి చేజేతుల జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. అలాగే ఆంటీ రాగింగ్ అనేది చాలా నేరమని అన్ని విషయాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు ప్రమాదాల గురించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓబులేసు, గురుకుల పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి విగ్రహ ప్రతిష్ట భూమి పూజ



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్:** కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమాన్ని స్థానిక వాల్మీకి సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమం సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు విగ్రహ ప్రతిష్ట స్థలంలో పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో ఎంపీపీ అంజలి, మండల వాల్మీకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మందలపల్లిలో 'ఏపీకు జగనే ఎందుకు కావాలి'



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం మందలపల్లి-1 సచివాలయ పరిధిలో సర్పంచ్ ప్రమీల ముసల్ రెడ్డి అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట గత నాలుగున్నర సంవత్సరాలుగా సంక్షేమాంధ్రప్రదేశ్ నిర్మించడంలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన మందలపల్లి -1 వ సచివాలయ పరిధిలో సంక్షేమ నిధులు అక్షరాల 28,80,98,426 రూపాయలు క్యాలెండర్ నేమ్ బోర్డ్ డిస్ప్లే చేయడం జరిగింది. అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేసి జగనే ఎందుకు కావాలంటే అనే నినాదం పై పలు సూచనలు చేయడం జరిగింది. తదుపరి పార్టీ జెండా ఆవిష్కరణ జేసీ డోర్ టు డోర్ క్యాంపియన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రమీల ముసల్ రెడ్డి, జే సి ఎస్ మండల ఇంచార్జ్ కసిరెడ్డి నరసింహారెడ్డి, స్థానిక ఎంపీటీసీ నాగేనాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఆర్ వెంకట్ రెడ్డి, మాజీ ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ నర్సింహులు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కరావులపల్లి శంకర్ రెడ్డి, వెంకటశివారెడ్డి, సుధాకర్ రెడ్డి, ఖాజాపురం కిష్టప్ప, గణేష్, శంకరప్ప, డీలర్ గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అస్వర్తప్ప, లక్ష్మి రెడ్డి, నాగేందర్ రెడ్డి, వాలంటీర్లు, గృహసారధులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :**



పట్టణంలోని సైదా పురం జోర్ధాన్ బ్లెస్సింగ్ చర్చ్ నందు పాస్టర్స్ గ్రాండ్ క్రిస్మస్ వేడుక లలోల డాక్టర్ పి వి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్టియ న్ లకు సెమి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. జీసస్ ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయుఆరో గ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై జీసస్ చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని రాష్ట్రంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు జీసస్ అనుగ్రహం ఉండాలని కోరుకున్నారు. జి-సేవ సభ్యులు మాట్లాడుతూ కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి పై జీసస్ అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, వారికోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించారు. అనంతరం ఈ వేడుకల నిర్వహణకు ఎమ్మెల్యే విరాళంగా రూ. 50 వేలను అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మడకశిర మేజర్ న్యూస్ :** విద్యుత్ సరఫరా అయ్యే ప్రధాన లైను మరమ్మతు కారణంగా మడకశిర మండల వ్యాప్తంగా శుక్రవారం అంతరాయం ఏర్పడనున్నదని కావున రైతన్నలు , గృహ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ ఇంజినీర్ శ్యాం ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ మహేంద్రలు పేర్కొన్నారు. మడకశిర మండలంలోని వినియోగదారులు, రైతులు శాఖా అధికారులకు సహకరించవలసిందిగా కోరారు.

# వైస్సార్సీపీ నాయకులను కలిసిన న్యాయవాది

రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర



నియోజకవర్గం కేంద్రంలో గురువారం సామాజిక సాధికార బస్సు యాత్రకు పాల్గొనడానికి మడకశిరకు విచ్చేసిన వైస్సార్సీపీ నాయకులు జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం,జిల్లా పార్టీ అధ్యక్షులు మాలగుండ్ల శంకర నారాయణ, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ నియోజకవర్గం పరిశీలకులు పోకుల అశోక్ కుమార్, శ్రీమతి దీపిక వేణురెడ్డి, హిందూపురం ఇంచార్జ్ తదితర పార్టీ నాయకులను హరే సముద్రం న్యాయవాది అశ్వర్ధ నారాయణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.ఈ కలిసిన వారిలో రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్ పర్సన్ నలిని రంగే గౌడ్ , వైస్సార్సీపీ నాయకులు, గుడిబండ, అమరాపురం జడ్పిటిసి సభ్యులు బిఎన్ భూతరాజు స్వారక్క నరసింహమూర్తి, గౌడనహళ్లి మాజీ సర్పంచ్ శివశంకర్, బి. ఎర్రహనుమప్ప , బి. నరసింహమూర్తి , జీ.ఎన్. పాలెం శివానంద, యువ నాయకులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, మేజర్ న్యూస్ :



మండలంలోని పులగం పల్లి పంచాయితీ ఎర్రచెరువుపల్లికి చెందిన గంగిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుం బ సభ్యులకు శుభా కాంక్షలు తెలియజే శారు. అనంతరం పులగంపల్లిలో పర్యటించిన పల్లె కష్టాలలో ఉన్న పలు కుటుంబాలను పరామ ర్శించారు. ఈ కార్య క్రమానికి పల్లె వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :

మండల పరిధిలోని డబురువారిపల్లి గ్రామంలో తెదేపా కార్యకర్త అమీర్ భార్యషకిలా అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి విషయం తెలుసుకున్న ఆయన వెంటనే ఆ గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామంలోని సచివాలయంలో ఆయన పర్యటించి సంబంధిత బి ఎల్ ఓ వాళ్ల ద్వారా, ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు, తదితరు వాటిపై విశ్లేషించారు. ఓటర్ నమోదులో అలాగే ఇతర వాటిలో సంబంధిత అధికారులు ఏకపక్షంగా వ్యవహరించకుండా చూడాల ని ఆయన సూచిం చారు. ఈయన వెంట కన్వీనర్ జయచంద్ర, ఆనంద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఇతర స్థానిక తెలుగుదేశం నాయకు లు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుల నియామకం

**కదిరి, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ షానవాజ్ కార్యా లయంలోగురువారం నిర్వహించిన పత్రిక సమావేశంలో కదిరి నియోజకవర్గ కన్వీనర్ రంగన అశ్వర్ధనారా యణ హాజరయ్యారు. కదిరి పట్టణ అధ్య క్షునిగా కే. ఖుదాబకష్ అశ్రాఫ్, తనకల్లు మండల అధ్యక్షుడిగా తోపు పారేసు, తలు పుల మండల అధ్యక్షుడిగా అబ్దుల్ మునాఫ్, కదిరి రూరల్ మండలం నాగేంద్ర యాదవ్, నల్లచెరువు అంజినప్ప, గాండ్ల పెంట మండలం రమే ష్ నాయుడు, తనకళ్లు మండలం నాగేంద్ర లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆశ్వర్త నారాయణ, షాన వాజ్ మాట్లాడుతూ రాబో యే ఎన్నికల్లో కదిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ యొక్క గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు చేసింది శూన్యం అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ రాష్టానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను నెరవేరుతాయని, లేదంటే మన రాష్ట్రం ఇంకా అప్పుల్లో కూర్పుపోతుందన్నారు.అదే



విధంగా ఎన్నికైన పట్టణ, మండల అధ్యక్షులు పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పని చేయాలి అని కష్టపడి పని చేస్తే కదిరిలో కాంగ్రెస్ పార్టీ జండ యగరవేయ వచ్చు అని తెలియ చేశారు . అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్రాఫ్, ,అబ్దుల్ మునాఫ్, నాగేంద్ర, కదిరప్ప, మునికుమర్, మునాఫ్, హైదర్వలి, బాలకృష్ణ, బాబా, ఇర్ఫాన్, షోకత్ , షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపల్లి బయారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం పరిధిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కావేరి హాస్పిటల్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 9వ తేదీ శనివారం ప్రాథమిక పాఠశాల గూనిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తాళ్లపల్లి బైరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, జీర్ణకోశము, పేగులు , కాలేయ సంబంధిత లక్షణాలు గల గ్యాస్ ట్రబుల్, గ్యాస్ ట్రిక్, అల్సర్ , మొలలు శరీరంలో ఏ భాగంలోనే కణతి, హెర్నియా, వరిబీజము సమస్యలకు సంబంధించిన లక్షణాలు కలిగిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు గుండెకు సంబంధించి ఈసీజీ , 2డి ఎకో పరీక్షలు నిర్వహించే తగిన సలహాలు సూచనలు ఇవ్వబడునని తెలియజేశారు . ఎంతోమందికి కంటి



చూపును ప్రసాదించిన అల్ట్రా విజన్ హాస్పిటల్ పుట్టపర్తి ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి సురేష్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతుంది కావున మండలం పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# కలెక్టర్‌పై ఆరోపణలు చేస్తే సహించం



పుట్టపర్తి మేజర్ న్యూస్ :

సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పై లేని పోని ఆరోపణలు చేస్తే సహించమని జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ ను అనుసరించి పాసులు మంజూరు చేశారని, నియమ నిబంధనలు తెలుసుకోకుండా దీనికి కలెక్టర్ కారణం అంటూ దూషించిన హిందూపురం ప్రాంతం నేతలపై తగిన చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, రెవెన్యూ అధికారులు డిమాండ్ చేశారు. సదరు నాయకులపై చర్యలు చేపట్టాలంటే పోలీసు ఉన్నతాధికారికి విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో రాయితీ

కదిరి, మేజర్ న్యూస్ : దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో 50 శాతం రాయితీ సహాయ కుడి తో ప్రయాణం కల్పిం స్తోందని కదిరి డిపో అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ తెలి పారు. గురువారం మొటుకుపల్లిలో స్పందన మండల సమాఖ్య అద్వర్యంలో ఆర్.డి.టి నందు దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ వేడుకలకు హరిమోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించినారు. ఆర్టీసీ బస్సులలో రాయితీ సౌకర్యముతో పాటు బస్సులలో ప్రత్యేక సీట్లను దివ్యాంగులకు కేటాయించినదని తెలిపారు. కదిరి డిపో నందు ప్రతి రోజు అర్హత వున్న దివ్యాం గులకు బస్సు పాసులు అందజేస్తున్నామ న్నారు. ఈ కార్యక్ర మం లో సెక్టర్ టీం లీడర్ కేశవమూర్తి, ఎ.టి.ఎల్ సుకన్య, లక్ష్మీ, ఇంతియాజ్, తిమ్మప్ప, రవీంద్ర పాల్గొన్నారు.



# రామాలయం నిర్మాణానికి భూమిపూజ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గురు వారం రామాలయం గుడి పున:నిర్మాణానికి గాను భూమి పూజ కార్య క్రమాన్ని కెంపరాజ్ రాజ శేఖర్ , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రామాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయం నిర్మాణానికి గ్రామ పెద్దలు , భక్తాదులు విరాళాలు మరియు సహాయ సహకారాలు అందించగలరని తెలియజేశారు

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగిరేసి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త డాక్టర్ మస్తాన్ బాబు ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బాణాసంచి పేలుస్తూ, మిఠాయిలు పంచిపెట్టి కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా శు భా కాంక్షలు తెలుపుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథకం లో పయనించగలదని తనకల్లు మండల కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త మస్తాన్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలతో ఒక పాత్రికేయుడిగా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఒక జడ్పిటిసి సభ్యులుగా, ఎమ్మెల్సీగా, శాసనసభ సభ్యులుగా ఎన్నికైన విషయము విదేతమే న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సోమ శేఖర్ యాదవ్, చిన్న శ్రీనివాసులు యాదవ్ రమేష్ నాయుడు రామాంజనేయులు యాదవ్, సురేంద్ర యాదవ్ సిపిఐ రైతు సంఘం నాయకులు చౌడప్ప యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తితో సాధికారత : జిల్లా కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళల అభ్యున్నతికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం "ఉన్నతి మహిళా శక్తి ఆటో పథకం " అనే ఒక నూతన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ మహిళలు ఈ పథకాన్ని సద్విని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్ ప్రాంగణంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఎంపికైన (ఇద్దరు ఎస్సీ మహిళలు, నలుగురు ఎస్టి మహిళలు) 6 మంది మహిళ లబ్ధిదా రులకు ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్సీ మహిళలను ఆర్థికంగా బలవపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా జీవనో పాధికి 0 వడ్డీకే ఆటో రిక్షాలు అందిస్తున్నందున ప్రభు త్వ నిబంధన మేరకు సెర్ఫ్ ఉన్నతివిభాగం ద్వారా అర్హులైన లబ్ధిదా రులు దరఖాస్తులు చేసుకొని తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు ఎటువంటి భారం లేకుండా సులభత రంగా వాయిదాలా రూపంలో తీసుకున్న రుణాలు చెల్లించు కుంటూ తమ కుటుంబాలను పోషించుకోవా లన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రజా రవాణా సౌకర్యార్థం ఎస్సీ, ఎస్టి మహిళలు మహిళా శక్తి ఆటో రిక్షా పథకంపై అవగాహన పెంచుకొని మరింతగా లబ్ధి పొందాలన్నారు. మొత్తం 6 మంది సభ్యులకు రూ.28,00, 621లను పథకం ద్వారా ప్రభుత్వం వడ్డీ లేని రుణ సహాయం మంజూరు చేసింది. ఇందులో ఒక్కొక్క ఆటో ఖరీదు రూ 3,35,1190 రూపాయలు కాగా అందులో సభ్యురాలి వాటా కింద రూ.33,629లు అలాగే సభ్యురాలి ఉన్నతి అప్పు మొత్తం రూ 30, 1671లుగా నిర్ణయిం చబడింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఇన్చార్జి పిడి రామ్మోహన్, ఏపీఎంలో లలిత రామప్ప, ఎంపికైన లబ్ధిదారులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


### పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను

# పరిశీలన చేసి పరిష్కరించేందుకు చర్యలు

### - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం ఎస్ఎస్ఆర్- 2024 ఎలక్టోరల్ రోల్స్‌లో వ్యత్యాసాలు - మిగిలి పోయిన జంక్ క్యారెక్టర్స్, ఇంటి నంబర్‌లో 10 కంటే ఎక్కువ ఓటర్లను తొలగించడం/దిద్దుబాటు చేయడం, తదితర అంశాలపై అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు ప్రధాన ఎన్నికల అధికారి హరింద్ర ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రీ దేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్- 2024లో భాగంగా జిల్లాలో జంక్ క్యారె క్టర్లు, ఇంటి నంబర్‌లో 10 కంటే ఎక్కువ ఓటర్లకు సంబంధించి పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరత గతిన విచారణ చేసి పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో జంక్ క్యారెక్టర్ లకు సంబంధించి 507 దరఖాస్తులు, ఇంటి నంబర్‌లో 10 కంటే ఎక్కువ ఓటర్లకు సంబం ధించి 2,764 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వాటిని వెంటనే పరిశీలన చేసి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై నిరంతరం మానిటర్ చేస్తామని తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను అనుసరించి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపడతామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఈఆర్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వనాథ్, ఏవో శ్రీధర్, తహసీల్దార్ మునివేలు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల అభ్యున్నతే

# జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే



**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని 16వ వార్డు బేరిపల్లి క్వార్టర్స్‌లోని సచివాల యం పరిదిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా ఎక్కడ కూడా వివక్షత అన్న పదా నికి తావు లేకుండా కేవలం అర్హతే ప్రామా ణికంగా జగన న్న నాయ కత్వంలో పనిచేస్తున్నామన్నారు. జగనన్న చేసిన మంచిని గతంలో చంద్ర బాబునాయుడు అధికారంలో ఉన్నప్పు డు ప్రజలకు ఏ విధం గా మోసం చేశారో ప్రజలకు తెలియజేసేం దుకు, ప్రతి గడపను మరోమారు సందర్శిం చేందుకు జగనన్న మనకు నేడు మరో మంచి కార్యక్రమాన్ని తీసుకొచ్చార న్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రజల్లోకి విరివిగా వెళ్లి చంద్రబాబు నాయుడు మరియు వారి దుష్ట చతుష్టయం చేస్తున్న టువంటి పనులను ఎండగట్టా లన్నారు. జగనన్న సంకల్పమైన 175 స్థానాల విజయా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త పరికి సాధిక్, నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు కొలిమి జిలాన్, నౌ షాద్, అల్తాఫ్ నాయ కులు పాల్గొన్నారు.

# ఏఎస్సైగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు..

### - జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు టూటౌన్ హెడ్ కానిస్టేబుల్ గురకాల శివ ప్రసాద్ కు ఏఎస్సైగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పదోన్నతి కల్పించారు. అంతేకాకుండా... కళ్యాణదుర్గం పట్టణ పోలీసు స్టేషన్ కు పదోన్నతిపై బదిలీ చేశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, రమణలతో కలసి పదోన్నతి పొందిన ఏఎస్సై గురకాల ప్రసాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు.




# అయోధ్య టు కొత్తచెరువు..

కొత్తచెరువు మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీరామచంద్ర మూర్తుల వారి పవిత్రాక్షితలు, అయోధ్య నందు 22.01.2024 నాడు జరిగే ప్రతిష్టాపన సందర్భముగా గురువారము కొత్తచెరువు కి అందజేశారు. దేశం మొత్తం ప్రతి హిందువు తమ ఇంటి వద్దనే పునః పూజలు చేసుకునే విధంగా స్వామి వారికి సమర్పించిన పవిత్ర అక్షింతలు మండల వ్యాప్తంగా 02.01.2024 నుండి ప్రతి హిందూ బంధువు గడపకు చేర్చే విధంగా కార్యక్రమ యోజన చేస్తామని, అందులో భాగంగా రేపు అనగా 08.12.2023 తేదీ ఉదయం 10 గలకు శ్రీ వేణు గోపాల స్వామి స్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు వీటికి హిందూ వేద పండితుల ద్వారా పూజలు నిర్వహించి ప్రతి గ్రామానికీ పంపిణీ చేస్తామని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువు బంధువు పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓగేటి శంకర బాబు(జవిలి), లోచర్ల పెద్దన్న,ఆవుల రాము, సాయి నాథ్ రెడ్డి, టీచర్ అమర చంద్ర, పెయింటర్ కేశవ, కాంట్రాక్టర్ క్రిష్ణ మూర్తి, సత్య సాయి బాబా భక్తు లు పాల్గొన్నారు.



# ప్రదీప్ రాజుకు డాక్టరేట్ ప్రదానం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి బడబాగ్ని ప్రదీప్ రాజు రసాయన శాస్త్రం విభాగంలో ప్రొఫెసర్ ఎన్. దేవన్న పర్య వేక్షణలో "సింథసిస్, క్యారెక్టరైజేషన్ అండ్ అంటిమైక్రోబియల్ స్టడీస్ ఆన్ నికెల్, కాపర్ అండ్ మెగ్నీషయం సబ్టి ట్యూటెడ్ జింక్ ఫెర్రిట్ నానోపార్టికల్స్" అనే అంశం పై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ డిగ్రీ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సహా అధ్యాపకులు , సిబ్బంది ఆయనను అభినందించారు.



# పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో గుండుమల

**మడకశిర మేజర్ న్యూస్ :** అధికారంలో వున్నా లేకున్నా జన బలంవున్ననాయకుడిగా ఖ్యాతి గడించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండమల తిప్పేస్వామి బిజి బిజి గా గడుపేస్తు వస్తుంటారు. తాను నమ్ముకున్న వాళ్ళు ఆత్మీయంగా పిలిస్తే చాలు శుభ , అశుభ కార్యక్రమం ఏదైనా ఆత్మీయుడిగా వెళ్ళి కార్యం



అయ్యేంత వరకు వుండి కలగలుపుకు పోతూ రాజకీయంగా ఉన్నత స్థాయి కి చెరకున్న అహంకు ఆమడ దూరంలో వుంటూ అందరి వాడుగా అభినందనలు అందుకుంటు వస్తున్నారు. ఈ నేపత్యంలోనే గురువారం పట్టణం లో నూతనంగా ఏర్పాటు అయిన బై సాని కీర్తి కృష్ణ వారికి చెందిన అమ్మ హైపర్ మార్ట్ దుకాణం ను , కోట్ల రంగేగౌడు కు చెందిన శ్రీ గణేష్ నాన్ వెజ్ రెస్టారెంట్ హెూటల్ ను ప్రారంభించారు . ఈయన వెంట రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి , మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయుడు,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్ ,జిల్లా సెల్ అధ్యక్షుడు మంజునాథ్ , నియోజకవర్గ వాల్మీకి సంఘం అధ్యక్షుడు చింతపండు మోహన్, సంతోష్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నా, మురళి , వై బి హాళ్ళి సర్పంచ్ రామాంజనేయులు, మాజీ చెరువు సంఘం అద్యక్షుడు హనుమంతు, బూత్ ఇంచార్జీ సోమశేఖర్ రెడ్డి , దొరస్వామి తదితరులు పాల్గొన్నారు .

# దళిత యువకుడిని చితకబాదిన సిఐను సస్పెండ్ చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని సిపిఐ కాలనీలో నివాసముం టున్న దళిత యువకుడు రామ గురవయ్యను దారుణంగా చితక బాధి చిత్రహింసలకు గురి చేసిన తాడిపత్రి సీఐ హమీద్ ఖాన్ ను సస్పెండ్ చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న డిమాండ్ చేశారు. గురువారం అనంతపురం లోని జిల్లా ఆసుపత్రిలో రామ గురైన ఆయన పరామర్శించారు. పెద్దన్న మాట్లాడుతూ స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ విషయమై దళిత యువకుడు రామ గురవయ్యను డిసెంబర్ 24వ తేదీన రాత్రి 11 గంటలకు పట్టణ సీఐ అమీర్ ఖాన్ తన జీపులో తీసుకొని స్టేషన్ కు పోయి నానా చిత్రహింసలు పెట్టి ఆ యువకు డికి కరెంటు షాక్ ఇవ్వడంతో ఆ దళిత యువకునికి కాళ్లు చేతులు చచ్చుబడడంతో పాటు అవయవాలు పనిచేయకపోవడంతో తాడిపత్రిలోని జనరల్ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం జనరల్ ఆసుపత్రికి డాక్టర్లు తరలించడం జరిగిందన్నారు. దళిత యువకుడి పై విచక్షణ రహితంగా వ్యవహరిస్తూ కరెంటు షాక్ పెట్టిన తాడిపత్రి పట్టణ సిఐ అమీర్ ఖాన్ ను ఉద్యోగం నుండి రిమూవ్ చేసి సీఐపై ఎస్సీ ఎస్టీ కేసుతోపాటు హత్యయత్నం కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు స్వరప్పా ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్రీరాములు, తాడిపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దిరాజు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుమ్మేపల్లి పంచాయతీ గుమ్మే పల్లి గ్రామంలో ప్రభుత్వపాఠశాల వద్ద నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వ ర్యంలో గురువారం ఎంఈఓ శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులు సాగులో సమయాన్ని. అనవసర ఖర్చులు. తగ్గించుకునేందుకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు చేపట్టాలన్నారు. ప్రధాన సురక్షప్రధాన మంత్రి జ్యోతి ఆర్థిక అక్షరాష్యతగర్భతుల సంక్షేమంజనని సరక్షయోజన అటల్ ఫెంక్షన్, తల్లి పిల్ల ఎక్స్ప్రెస్ కేంద్రపథకాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి దేగల క్రిష్ణమూర్తి కెనరా బ్యాంక్ మేనేజర్ రమేష్, నాయక్. ఏపిఓ శ్రీదేవి ఉపాధ్యాయయులు ప్రభాకర్ రెడ్డి నాగేశ్వరావు రావినాయక్ గ్రామస్తు లు దేగల శ్రీనివాసులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే...

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని కొక్కం టి క్రాస్ పోలం సిద్ధారెడ్డి కళ్యాణ మండపం నందు మండలంలోని కొండవెనుకపల్లి కొటాల రామకృష్ణారెడ్డి కుమార్తె అనూష, చి. శ్రావణ్ కుమార్ రెడ్డి ల వివాహ వేడుకలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ల సమస్యలపై కలెక్టరేట్ ముట్టడికి యత్నం

## – ఏఐటీయూసీ నాయకులు, ఆశా కార్యకర్తలు అరెస్ట్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం అనంతపుర ము కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. కలెక్టరేట్ లోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించిన వేయి చూసి నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ తరలించి అనంతరం సొంతపూచి కత్తుతో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు,కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక్క కుటుంబం బతకాలంటే 26 వేలు అవసరం అని చెబుతున్న సందర్భంలో ఆశా వర్కర్లు 10 వేలతో ఎలా బతకాలన్నారు,ఆశా వర్కర్లు స్కీం వర్కర్లు అంటూనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు నిలుపుదలచేయడం దుర్మార్గం అన్నారు. కరోనాతో మరణించిన ఆశాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తామన్న 50 లక్షల ఎక్సగ్రేషియా 5 పైసలు కూడా ఇవ్వలేదన్నారు,రిటైరైన ఆశా వర్కర్లకు తోటి ఆశాలు చెందాలు వేసుకొని సత్కరించాల్సిన పరిస్థితి ఎర్పడడం ప్రభుత్వాలకు సిగ్గుచేటన్నారు,రిటైరైన వారికి కనీసం 5 లక్షలు బెన్ఫిట్స్ ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి మాట్లాడుతూ ఆశాలకు పనిభారం పెరిగిపోయాయన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పనిచేయని ఫోన్లు ఇచ్చి యాపుల ద్వారా పనిచేయమంటే ఏవిధంగా చేస్తారన్నారు, పీహెచ్సీ లల్లో మెడికల్ ఆఫీసర్లతో పని వేధింపులు పెరిగిపోయాయన్నారు, టిబి,లెప్రసీ సర్వేలు చేయమనిచెప్పి 4 సం,లు ఇవ్వాల్సిన అలవెన్సులు ఇవ్వలేదన్నారు,సాధారణంగా మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్సగ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాజు,మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,నాయకులు శివకృష్ణ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పార్వతి, హసీనా, ఫాతిమా, చిట్టి, సుగుణ, దుర్గమ్మ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయండి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఈ నెలలో 4 నుంచి 11వ తేదీ వరకు జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలు జయప్రదం చేయాలని ఈ నెల 9న కదిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాల యం వద్ద దీక్షలు నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ అధ్యక్షులు మహబూ బ్ బాషా తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధ్యతలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చా రు. అనంతరం కరప త్రాలు ఆవిష్క రించా రు. కార్యక్రమం లో సీపీ ఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, డివిజనల్ కార్యదర్శి ఇసాక్, లీయాఖత్ అలీ, ఇమ్రాన్, ఆదెప్ప, రమణ, ముబారక్, పవన్, మహేంద్ర, ఇస్మాయిల్, భాస్కర తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరాళం

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి ఇంచార్జ్ కలెక్టర్ కి జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీనివాసులు కి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 20 వేల రూపాయలు విరాళం అందజేసారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దేశభక్తి పెంపొందిం చుకోవాలి యువత దేశ సేవ చేసే భావంతో ముందుకు పోవాలి దేశ సేవ చేసే సాయుధ దళాల సంక్షేమం కొరకు విరాళాలు అందజేయడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# 9న విజయవాడలో డిటిఎఫ్ ధర్నాకు తరలిరండి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై ఈ నెల 9న విజయవాడలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి టి ఎఫ్) ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు జార్జ్ పిలుపునిచ్చారు. గురువారం ఉపాధ్యాయ భవన్ లో డిటిఎఫ్ జిల్లా నాయకుల సమావేశంలో జార్జ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. పాఠశాల కుదింపును ఉపసంహరించుకోవాలని, ఇంగ్లీష్ మీడియం లో పాటు మాతృభాష మాధ్యమాల్లోనూ కొనసాగించాలని, మధ్యంతర భృతి జూలై 2023 నుంచి ప్రకటించాలన్నారు. విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు 117, 128, 84, 85 రద్దు చేయాలని, సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు మంజుల, ప్రధాన కార్యదర్శి బి పురుషోత్తం, కార్యకర్తలు చాంద్, కృష్ణ, సుజాత, కాశమ్మ, తేజ రాగిణి, డెవలత్ ఖాన్, డేనియల్ విజయ్, ధనలక్ష్మి, సరోజినీ, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళితులను కించపరిస్తే టిడిపికి భూస్థాపితమే

## – కడప రీజనల్ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :దళితులను కించపరిచే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడితే.. 2024 ఎన్నికల్లో టీడీపీని భూస్థాపితం చేస్తామని కడప రీజనల్ చర్ పర్సన్ మాల్యవంతం మంజుల ఓబులేస్ పేర్కొన్నారు. గురువారం వైయస్సార్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కడప రీజనల్ చర్ పర్సన్ మాల్యవంతం మంజుల మాట్లాడుతూ.. వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక దళితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి పెద్దపీట వేశారని, వార్డు మెంబర్ నుండి రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వరకు జగనన్న ప్రభుత్వంలో దళితులకు అవకాశం కల్పించారన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు సీఎం హెూదాలో ఉండి నీచంగా మాట్లాడారని, దళితుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడారన్నారు. గతంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంలోని అభివృద్ధిని మరచి.. అన్యాయాలు, అక్రమాలు, ఇసుక దోపిడీ, నీరు ప్రగతి, దేవుని దర్శనాలలో కాసులకు కక్కుర్తిపడి పాలన సాగించావని, అందుకే 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని నియోజకవర్గ ప్రజలు చిత్తుగా ఓడిరచారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు అభివృద్ధి జరగలేదు అనేదానిపై చర్చకు సిద్ధమా అంటూ మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుపై కడప రీజనల్ చైర్ పర్సన్ మాల్యమంతం మంజుల సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో దళితులుంతా వైయస్ జగన్ మోహన్రెడ్డి వైపే నిలబడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ కమల్ భూషణ్, మార్కెట్ యార్డు డెరెక్టర్ శోభారాణి, 33వ డివిజన్ కన్వినర్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలల వేతనాలు చెల్లించాలి

## - డిఇఓ నాగరాజుకు యుటిఎఫ్ విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గుంతకల్ మున్సిపాలిటీలో ఉన్న వివిధ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పాఠశాల సహాయకులకు ఐదు మందికి నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదని, వెంటనే జీతాలు విడుదలకు చర్యలు తీసుకోవాలని డిఈవో వి.నాగరాజుకు యుటిఎఫ్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారులకు చాలాసార్లు విన్నవించుకున్న కూడా అటు ట్రెజరీ అధికారులు కానీ ఇటు విద్యాశాఖ అధికారులు కానీ వీరి సమస్యను పరిష్కారం చేయలేకపోవడం వలన వారికి నాలుగు నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణకు సహచర ఉద్యోగుల దగ్గర అప్పులు చేసి బ్రతకవలసి వస్తున్నది. ఈ పరిస్థితి రావడానికి కారకులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. అలాగే వివిధ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్లుగా పనిచేస్తున్న వీటిలో ఆర్ట్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులకు, వివిధ మండల విద్యాశాఖాధికారి కార్యాలయాలలో పని చేస్తున్న ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లకు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సిఆర్పి లకు నాలుగు నెలలుగా జీతాలు అందక వారి కుటుంబాలు చాలా మనోవేతనకు ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం చాలా దురదృష్టకరం. వారికి వస్తున్న అరకొర జీతాలు కూడా కుటుంబ పోషణకు సరిపడక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రావలసిన జీతాలు కూడా రాకపోతే వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి అధికారులు ఆలోచించి వారికి జీతాలు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో పాఠశాలలకు రావలసిన నిధులు ఇంతవరకు రాకపోవడం వలన అవసరమైన ఖర్చులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతూ తమ సొంత నిధుల నుండి ఖర్చు చేస్తున్నారు. రావలసిన పాఠశాలల నిధులు విద్యా సంవత్సరం ప్రారంభంలో వస్తే ప్రధానోపాధ్యాయులు పద్ధతి మేరకు ఖర్చు చేయడానికి వీలుగా ఉంటుంది. గౌరవ అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుందని విద్యాశాఖ మంత్రి చెప్పారని కానీ ఇంతవరకు బిల్లులు చెల్లించకపోగా వాటిని ప్రధానోపాధ్యాయులు వారి సొంత నిధులతో చెల్లిస్తున్నారు. పాఠశాల గ్రాండ్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాఘవేంద్ర ఆడిట్ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, వివిధ మండలాల నాయకులు వీరేశ్వర చారి, శేషప్ప, గంగాధర్ ,గుంతకల్ మున్సిపాలిటీ నాయకులు తిమ్మారెడ్డి ,డిఎల్ జ్యోతి నిర్మల, జి తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పంట సాగు సహాయము పెంచాలి



**- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : రైతుల పంట సాగు సహాయమును మరింత పెంచాలని ఏపీ రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జే. వి. రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్డిఓ కార్యాలయంలోని ఏవో కతిజున్ కుబ్రకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 32 మండలాలుగాను కేవలం 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం దారుణమని, మిగిలిన 11 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి, రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి కరువు సహాయక చర్యలను వెనువెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు చేస్తున్న సాగు సాయం కేవలం రూ.13,500 మాత్రమే ఉందని దీని ప్రకారంగా రైతు కుటుంబానికి రోజుకు 37 రూపాయలు మాత్రమే వర్తిస్తుందని, ఇటువంటి సాయం వలన ఏ రైతు పంటను సాగు చేయడం సాధ్యం కాదని తెలిపారు. అలా కాకుండా ప్రతి కుటుంబానికి రోజుకు 200 రూపాయలు వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న పట్టు రైతుల ఇనిషియేటివ్ పాల రైతులకు ఎన్నికల సందర్భంగా లీటరుకు నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ చెల్లిస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మల్లికార్జున, రైతు సంఘం మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడిపత్రి పట్టణ సి.ఐ పై వీడియో వైరల్ అవుతుండటంపై స్పందించిన జిల్లా ఎస్పీ

**- సమగ్ర విచారణకు ఆదేశాలు... ప్రత్యేక విచారణ అధికారులుగా అదనపు ఎస్పీ, ట్రైనీ డీఎస్పీ**

**- విచారణలో సి.ఐ హమీద్ ఖాన్ లోపముంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం-జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణ సి.ఐ హమీద్ ఖాన్ పై మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంపై స్పందించిన జిల్లా ఎస్పీ కేకెఎన్ అన్బురాజన్ , దీనిపై సమగ్రంగా విచారించేందుకు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డిని మరియు ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ లను నియమించిన జిల్లా ఎస్పీ లోతుగా విచారించిన పిదప సి.ఐ హమీద్ ఖాన్ ఏదైనా తప్పు చేసినట్లు వెల్లడయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేశారు.

# మంత్రిని కలిసిన న్యాయవాది అశ్వర్ధనారాయణ



**మడకశిర మేజర్ న్యూస్** వైకాపా ప్రతిష్టాత్మకంగా గురువారం చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా విచ్చేసిన మంత్రి గుమ్మనూరు జయరాం ను న్యాయవాది అశ్వత్ నారాయణ కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈయన తో పాటు రాష్ట్ర ఎస్ సి సెల్ సభ్యులు రేకుల కుంట హనుమంత రాయుడు , గుడిబండ జెడ్పిటిసి బూతరాజు అమరాపురం జెడ్పిటిసి సారక్క నరసింహమూర్తి లు కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. బస్సు యాత్రకు విచ్చేసిన, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షుడు శంకర్ నారాయణ ను నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్ బాబును హిందూపురం దీపికా రెడ్డి నీ కూడా కలిసి స్వాగతించారు. ప్రధానంగా వీరందరూ వైకాపా టికెట్ కోసం ప్రయత్నిస్తుండం విశేషం. ఈ నేపథ్యంలోనే వీరూ ప్రజలతోనూ, నాయకులతో మమేకమవుతూ తమ అభ్యర్థిత్వాన్ని బలపరుచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి నీ కూడా ఇటీవల కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్ పర్సన్ నలిని రంగే గౌడ్ , గౌడనహళ్లి మాజీ సర్పంచ్ శివశంకర్ ,బి. ఎర్రహనుమప్ప , బి. నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు .

# ముగ్గురు యువకుల అరెస్ట్

**-మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే ఎవరిని వదిలిపెట్టబోమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ హెచ్చరిక**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్,** పెద్దపప్పూరు మండలం వరదాయపల్లికి చెందిన వెంకటేశ్వర్లు, బాలయ్య, రవి లను పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు.ఈనెల 5 వ తేదీన ఈ ముగ్గురు కలిసి నార్పల మండలం మద్దలపల్లి జాతరకు వెళ్లారు. ఆ సందర్భంగా మద్యం సేవిస్తూ మహిళల పట్ల వీరు అసభ్యంగా మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ స్పందించారు. ఆయన దృష్టికి వచ్చిన వెంటనే సదరు ముగ్గురు యువకులను అదుపులో తీసుకుని చట్ట పరంగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది.సోషల్ మీడియా లేదా ఇతర మీడియాలలో మరియు ఇంటా బయట ఎక్కడైనా సరే మహిళలను కించపరుస్తూ మాట్లాడినా... అసభ్యకరంగా వ్యవహరించినా చట్టం గట్టిగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.మహిళలను ఇబ్బంది పెట్టే వారిని ఎవర్నీ ఉపేక్షించబోమని తెలియజేశారు. మహిళల భద్రత, రక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ఉందని... దిశ పోలీసు స్టేషన్లు, దిశ యాప్ ల ద్వారా మహిళలకు సత్వర చర్యలు తీసుకునేలా పని చేస్తున్న పోలీసులు, ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని 9,10 వార్డులలో గురువారం సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజినప్ప ఆధ్వర్యం లో బాబు షూరిటి భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహిం చారు. టిడిపి అధికారం లోకి వచ్చాక చేపట్టబోయే గ్యారెంటీ లపై ఇంటింటా తిరుగుతూ కర పత్రాలు పంచుతూ అమలు పదకాలు గురించి వివరించా రు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బం దు లు పడుతున్నారు. చంద్రన్న ముఖ్యమంత్రి కాగానే ఇచ్చిన హామీలు మేరకు పథకాలు అమలు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

